

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు ఎనలేనివి

మెదక్, ఆగస్టు 10 (ప్రజా స్వరం) : హర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ అధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రం గాంధీనగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, బీజేపీ నాయకులు సత్యనారాయణ, వరప్రసాద్, ఆంజనేయులు, ప్రవీణ్, సన్నీ, రాహూల్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అప్రమత్తతే రక్ష..

## సైబర్ నేరాల బారిన పడకండి
## ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్

**మెదక్, ఆగస్టు 10 (ప్రజా సర్వం) :** జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ శనివారం మనోహరాబాద్, తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ముందుగా పోలీసు సిబ్బంది నుండి వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి




పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ రంగకృష్ణ, మనోహరబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్, తూప్రాన్ ఎస్ఐ శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు పుంజాల శివశంకర్

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగపతి



**మెదక్, ఆగస్టు 10 (ప్రజా స్వరం) :** రిజర్వేషన్ల పితామహుడు మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి జస్టిస్ పుంజాల శివశంకర్ అని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టి జగపతి కొనియాడారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో భారత సామజిక న్యాయ శిఖరం, రిజర్వేషన్ల పితామహుడు పుంజాల శివశంకర్ 95వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే తత్వం, అన్యాయాన్ని అక్రమాలను ధిక్కరించే నైజం ఉన్న నాయకుడన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 యేళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో 197778 లో బీసీ లకు రిజర్వేషన్ అమలు పర్చడానికి కృషి చేసిన ఘనత పుంజాల శివశంకర్ కు దక్కుతుందన్నారు. 1970 లో బీసీల హక్కుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, తానే సుప్రీం కోర్ట్ లో కేసు వాదించి ఎనిమిది నెలలు అక్కడనే ఉండి అణగారిన వారి హక్కులను కాపాడి రిజర్వేషన్లు సంపాదించిన గొప్ప వ్యక్తి అన్నారు. కేంద్ర మంత్రిగా 18 సంవత్సరాల పని చేశారనీ అందుకే తెలుగు రాష్ట్రాల బహుజనులకు రిజర్వేషన్ల పితామహుడు అయ్యారని అయన సేవలను కొనియాడారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్, రాష్ట్ర నాయకులు బండ నారాయణ, కోఆర్డినేటర్ వీర్ కుమార్, జిల్లా నాయకులు హర్కార్ మహిపాల్, ఆకారం యాదగిరి, పట్టణ అధ్యక్షుడు కొంగటి గట్టేష్, గందె అనిల్, తూర్పు శ్రీనివాస్, యూత్ నాయకులు సంగాయిపేట నర్సింలు, కిష్టంగారి శివ కుమార్, నల్లాల విజయ్, గందె రవి, బోనగిరి వినోద్ కుమార్, మెంగని అవినాష్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసీ అందజేత

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**నిజాంపేట, ఆగస్టు 10 (ప్రజా సర్వం) :** మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అవుసుల నరసింహచారి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌వోసీని మైనంపల్లి హనుమంతరావు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, హనుమంతరావులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజితాలక్ష్మణ్‌గౌడ్, వెంకటస్వామి గౌడ్, వెంకట్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**నిజాంపేట, ఆగస్టు 10 (ప్రజా సర్వం) :** మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. తొందర పోయిన భిక్షపతికి రూ.42 వేలు, ఆకుల సిద్ధిరాములు రూ.11వేలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో చల్మెడ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఆకుల సిద్ధరాములు, దొందర బోయిన మధు, కురబోయిన భిక్షపతి, బొమ్మల స్వామి పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.431.50 కోట్లు

## మంత్రి పొన్నం ప్రభాకర్


**సిద్దిపేట, ఆగస్టు 10 (ప్రజాస్వరం) :** గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.431.50 కోట్లు విడుదల చేసిందని రావాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ నెల 15న మూడో విడుత రుణమాఫీ చేస్తామని చెప్పారు. శనివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలోని రైతు వేదిక క్లస్టర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి పొన్నం హాజరై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా వాణిజ్య పంటలు పంటలు సాగుచేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు మొగ్గు చూపాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పటికే లక్షన్నరలోపు రుణమాఫీ చేశామన్నారు. వారం రోజుల్లో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. సాంకేతిక సమస్యలతో రుణమాఫీ పూర్తి కాని రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గృహ



జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కు గ్యాస్ రాని లబ్ధిదారులు మండల కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్న అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని సూచించారు. రైతులు వ్యవసాయ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు రుణాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లి ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు

**మెదక్, ఆగస్టు 10 (ప్రజా సర్వం) :** ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదవాలనుకునే వారి కోసం 202425 సంవత్సరానికి గాను టీవోఎస్ఎస్ అడ్మిషన్ ప్రక్రియ ఈ నెల 8వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కొనసాగుతుందని, రెగ్యులర్ పాఠశాలలో చదువుకోలేని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండలం బూరుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సెంటర్ కో ఆర్డినేటర్ నాగులు, మీరా అసిస్టెంట్ కో ఆర్డినేటర్ లక్ష్మీకాంతం తెలిపారు. అడ్మిషన్ పొందిన వారికి అక్టోబర్ 2024 నుండి ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తామన్నారు. వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



బూరుగుపల్లిలోని కో ఆర్డినేటర్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్లను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9490242898 ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**మెట్‌పల్లి, ఆగస్టు 10 (ప్రజా స్వరం) :** జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను శనివారం మెట్‌పల్లి పోలీసులు పట్టుకొని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నిందితుడు నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం గుమిర్యాల గ్రామానికి చెందిన మన్నె లక్ష్మణ్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఇతడు గతంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేయగా, ప్రమాదంలో కాలు విరగడంతో డ్రైవర్ వృత్తిని మానేసి మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమంలో డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలను దొంగలించి అమ్ముతున్నాడు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడని పేర్కొన్నారు. దొంగలించిన ద్విచక్ర వాహనాలను నిర్మల్ జిల్లా మామడ చెందిన మహమ్మద్ మోషిన్, అబ్దుల్ రషీద్‌కు అమ్మేవాడు. బైక్‌లు కొనుగోలు చేసిన ఇద్దరిని మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వెంకటరావుపేట్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా సరైన పత్రాలు లేని వాహనాన్ని గుర్తించడంతోపాటు విచారణ చేయగా నిందితుడిని పట్టుకున్నారు. నిందితులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని విచారణ చేపట్టి చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ చీరంజీవి, కానిస్టేబుల్ సంతోష్, కిరణ్ లను ఎస్పీ అభినందించారు.







# అంకితభావంతో పనిచేయాలి

**సిద్దిపేట, ఆగస్టు 10 ( ప్రజా స్వరం) :** ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని సిద్దిపేట ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. సిద్దిపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన హోంగార్డ్ కె. జీవన్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. శనివారం సిద్దిపేట సీఏఆర్ హెడ్ క్వార్టర్‌లో వీడ్కోల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏఆర్ అడిషనల్ డీసీపీ హాజరై మాట్లాడారు. జీవన్ రెడ్డి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హోంగార్డుగా, ఎంటీ సెక్షన్ డ్రైవర్‌గా సుదీర్ఘంగా పనిచేసి అందరి మన్ననలను పొందారని కొనియాడారు. ఈ సందర్భంగా మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్, జిల్లా హోంగార్డు సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉదయ్ భాస్కర్, హోంగార్డ్స్ పాల్గొన్నారు.